క్లుప్తంగా

30న బీఎస్ఐ సమావేశం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని బుద్ధ విహార్‌లో ఈనెల 30న బీఎస్ఐ జిల్లా సమావేశం నిర్వహించనున్నట్లు భారతీయ బౌద్ధ మహాసభ ఉత్తర తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడపాలే ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు జ రి గే ఆ సమావేశానికి బీఎస్ఐ సెంట్రల్ కమిటీ కార్యదర్శి బిఎం కాంబ్లీ హాజరవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, పదాధికారులు, పూర్వ శ్రామనేర్లు, బౌద్ధాచారులు సెంట్రల్ కమిటీ శిక్షకులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో ఎంపీపీ కొండ్ర రేఖ అధ్యక్షతన శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అల్లాడి వనజ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి


నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

పెంబి: పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బైఠాయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ప థకం నిర్వహణ అక్షయ పాత్రకు అప్పజెడాన్ని విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెం.8 ప్రకారం వేతనాలను ఏరియర్స్‌తో చెల్లించి కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. ప్రమాద భీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆ సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మి, చంద్రకళ, జమున, లక్ష్మి, జంగుబాయి, భూమక్క, భీంబాయి తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీనివాసుడి కల్యాణం


కల్యాణంలో పాల్గొన్న భక్తులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవరకోట ఆలయంలో గురువారం నూకల రాణి– సంతోష్ కుటుంబసభ్యులు వైభవంగా శ్రీనివాసుడి కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వేడుకలను తిలకించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీధర్, నూకల విజయ్‌కుమార్, పోశెట్టి, లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లభించడంపై హర్షం


మాట్లాడుతున్న నాయకులు

కడెం: మండలంలోని లక్ష్మీపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి అటవీ అనుమతులు లభించడంపై మండలంలోని నవాబ్‌పేట్, లక్ష్మీపూర్, కల్లెడ, దోస్తనగర్, అకొండపేట రైతులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం కడెం హరిత రిసార్ట్స్‌లో విలేకరులతో మాట్లాడారు. లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు కృషి చేసిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, జీవన్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీక్ అహ్మద్, లక్ష్మణ్, రాజన్న, రవి ఉన్నారు.

భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఆదివాసీ నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని శ్యామ్‌ఘడ్ సమీపంలో ఆదివాసీ సంఘ భవన నిర్మాణానికి ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి, సర్పంచ్ సంగెం నర్సయ్య గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సంఘ భవన నిర్మాణానికి రూ.15లక్షల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సుంచు శ్రీనివాస్, లింగన్న, భోజన్న, శివశంకర్, చిన్నయ్య, లక్ష్మణ్, చిన్నయ్య, అశోక్, గంగన్న, రమేశ్, పుస్పూర్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకా.. సెలవిక


కుభీర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి


దస్తురాబాద్: రేవోజీపేటలో శోభాయాత్ర


ఖానాపూర్: శోభాయాత్రలో వినాయకుడు


కుభీర్‌లో లడ్డూ దక్కించుకున్న భక్తుడు


భైంసారూరల్: మాటేగాంలో గణేశుడి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


మామడ: న్యూసాంగ్విలో భక్తుల సందడి


కుంటాల: కల్లూర్‌లో యువత నృత్యం


లక్ష్మణచాందలో

భైంసారూరల్/కుంటాల/మామడ/ఖానాపూర్/దస్తురాబాద్/ కుభీర్: జిల్లా వ్యాప్తంగా గు రు వారం వినాయకుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వీధుల్లో శోభాయాత్ర నిర్వ హించగా.. యువత నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం సమీపంలోని చెరువుల్లో గణనాథులను నిమజ్జనం చేశారు. భైంసారూరల్ మండలంలోని మాటేగాం గ్రామంలో కొరడి గణపతిపై నీళ్ల చల్లి ఆలయంలో ఉన్న ప్రత్యేక బీరువాలో భద్రపరిచారు. వానల్‌పాడ్, తిమ్మాపూర్, మాంజ్రి, దేగాం, ఇలేగాం గ్రామాల్లో నిమజ్జనం నిర్వహించారు. కుంటాల మండలంలోని విఠాపూర్, కల్లూర్, లింబా(బి, లింబా(కె), పాతవెంకూర్, అంబకంటితండా గ్రామాల్లో నిమజ్జనం నిర్వహించారు. విఠాపూర్‌లో ఎస్సై హన్మాండ్లు పూజలు చేయగా సర్పంచ్‌లు లక్ష్మి, మగ్గిడి శృతి, పెద్దకాపు మల్లేశ్, ఆనందరావు పటేల్, జాదవ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్‌లో వీధుల గుండా సాగిన నిమజ్జన శోభాయాత్రలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక జగన్నాథ్‌రావు చౌరస్తాలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ధ్వజారోహణ చేశారు. లక్ష్మణచాంద మండలంలోని రాచాపూర్, లక్ష్మణచాంద, పొట్టపెల్లి, వడ్యాల్, మునిపెల్లి, తిర్పెల్లి, పార్‌పెల్లి, పీచర గ్రామాల్లో నిమజ్జనం నిర్వహించారు. దస్తురాబాద్ మండలంలోని రేవోజీపేట, ఎర్రగుంట, ఆకొండపేట, దస్తురాబాద్ గ్రామాల్లో నిమజ్జనం నిర్వహించారు. కుభీర్‌లో ఏర్పాటు చేసిన కర్ర గణపతికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పూజలు చేశారు. హిందువాహిని సభ్యులు గణపతి మండళ్ల సభ్యులకు అఖండ భారత్ ఫొటోలను బహూకరించారు. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో భక్తుల కు పులిహోర పంపిణీ చేశారు. విఠలేశ్వర మందిరంలో ఏర్పాటు చేసిన కర్రగణపతి లడ్డూను యాదవ సంఘం అధ్యక్షుడు ఉప్పు దత్తాత్రి రూ.41వేలకు దక్కించుకున్నారు.

బాబా ఆలయంలో పూజలు

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

కొనసాగుతున్న సమ్మె

ముధోల్: తమ సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. గురువారం మండల కేంద్రంలో దీక్షలో పలువురు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొని నిరసన తెలిపారు.

క్షతగాత్రులకు పరామర్శ

ఖానాపూర్: పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో నిమజ్జన శోభాయాత్రలో విద్యుత్ ప్రమాదంలో గాయపడి నిర్మల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పెంబి జెడ్పీటీసీ జానుబాయి పరామర్శించారు. ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

సన్మానం

నిర్మల్‌చైన్‌గేట్: బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అనుమల భాస్కర్‌ను గురువారం నిర్మల్‌లోని తన నివాసంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

జానపద వేడుక

లోకేశ్వరం: మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో మోక్ష కర్ర గణపతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆష్టా గంగాధర్ ఆధ్వర్యంలో కళా బృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ జానపద గేయాలు పాడి అలరించారు.

భగత్‌సింగ్ స్ఫూర్తిని అలవర్చుకోవాలి


భైంసాలో నివాళులర్పిస్తున్న తపస్ నాయకులు


ఖానాపూర్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న యువత

భైంసాటౌన్: భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పలువురు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని భగత్‌సింగ్‌చౌక్‌లో భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తపస్, బీజేపీ పట్టణశాఖ, మాజీ సైనికుల ఆధ్వర్యంలో మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తపస్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రాజేశ్వర్, అధ్యక్షులు టి.నవీన్‌కుమార్, నాయకులు రాసమళ్ల రాజేశ్వర్, రవీందర్, సాయన్న, హన్మండ్లు, గంగాధర్, భాస్కర్ ఉన్నారు. బీజేపీ నాయకులు మల్లేశ్వర్, అనిల్, పోశెట్టి, సంపత్‌పటేల్, మాజీ సైనికులు సంతోష్ ఉన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని శిశుమందిర్‌లో గురువారం భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానాచార్యులు సారథి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖానాపూర్: భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని కడెం మండలం దిల్‌దార్‌నగర్ గ్రామ భగత్ సింగ్ యూత్ సభ్యులు గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు లక్ష్మీనారాయణ, అక్షయ్, రాజా, రమేశ్‌గౌడ్, రాజు, మధు, స్వామి, మల్లేష్, రాజశేఖర్, రాజేశ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని బుట్టాపూర్ గ్రామంలో గురువారం భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్, హన్మాగౌడ్, రాము, నరేశ్, రాజేందర్, శంకర్, గంగాధర్, రవిందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండపాల వద్ద పూజలు, అన్నదానం

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడి వద్ద అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కండెల రాము, సభ్యులు అల్లాడి నర్సయ్య, చిట్టిబాబు, ఆడెపు మహేందర్, గోవర్దన్ పాల్గొన్నారు.

లడ్డూలు దక్కించుకున్న భక్తులు

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ యంగ్ వండర్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను కాలనీకే చెందిన ఎడ్ల శ్రీనివాస్ దక్కించుకున్నారు. హిందూ వాహిని వినాయకుడి వద్ద నిర్వహించిన వేలంలో గుర్రం రాంచందర్ రూ.ఎనిమిది వేలకు లడ్డూను దక్కించుకున్నారు. పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను వేలంలో పాంచాల భరత్ రూ.ఏడు వేలకు దక్కించుకున్నాడు.

అన్నదానం

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో వినాయకుడి వద్ద వైద్యులు లైశెట్టి పోశెట్టి దంపతులు మహా అన్నదానం చేశారు. అంతకుముందుకు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

రామారావు పటేల్ పూజలు

కుంటాల: మండల కేంద్రంలలో వినాయకుడి వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్ పూజలు చేశారు. వారి వెంట ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, వెంగళరావు, సతీశ్‌రెడ్డి సుభాష్ పటేల్, గంగయ్య, పిస గజ్జారాం, ప్రణయ్‌రావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి సాయం


సాయం అందిస్తున్న మిత్ర బృందం

లక్ష్మణచాంద: తలో కొంత నగదు జమ చేసి తోటి స్నేహితుడి కుటుంబానికి అందించి అండగా నిలిచారు పలువురు మిత్రులు. మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993–94లో పదో తరగతి చదివిన నిర్మల్‌రూరల్ మండలంలోని కొండాపూర్‌కు చెందిన కస్తూరి మురళి పక్షవాతానికి గురై ఇటీవల మరణించాడు. దీంతో మురళితో పదో తరగతి చదివిన మిత్రులు రూ.12,200 జమ చేశారు. వారంతా గురువారం కొండాపూర్ వెళ్లి బాధితుడి తల్లికి నగదు అందించారు. కార్యక్రమంలో మిత్ర బృందం పోతుగంటి సాయన్న, రతన్‌కుమార్, నాగరాజు, జగన్మోహన్, సంతోష్, భూమన్న, జలీల్, అశోక్, కమలాకర్ పాల్గొన్నారు.

ఆపదలో గ్రామస్తుల దాతృత్వం


సాయం అందిస్తున్న గ్రామస్తులు

కుంటాల: ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామస్తులు ముందుకొచ్చి మానవత్వం చాటారు. మండలంలోని లింబా(కె) గ్రామానికి చెందిన కోండ్రు గంగన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆయన కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. గురువారం రూ.30వేల నగదు, 50 కిలోల బియ్యం అందించి భరోసా నింపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాలు


ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు


కడెం: ఎన్నికైన కొండుకూర్ కార్యవర్గం

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీ మున్నూరుకాపు సంఘ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం కాలనీ గౌరవ అధ్యక్షులుగా ముడారపు పరమేశ్వర్, అధ్యక్షుడిగా నాలం మదన్మోహన్, ప్రధాన కార్యదర్శిగా తుల గంగప్రసాద్, కోశాధికారిగా వడ్యాల గణేశ్, ఉపాధ్యక్షులుగా గంట భూమేశ్, కోలుకొండ మధుసూదన్, సంయుక్త కార్యదర్శిగా దువ్వాసి రాజేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా కారింగుల శ్రీనివాస్, ఆడిటర్‌గా దువ్వాసి మహేష్, సలహా సభ్యులుగా అనుముల భాస్కర్, సల్ల శ్రీనివాస్, తోట మురళీధర్, కార్గం ప్రవీణ్, తిరుమల నర్సింహులు ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణస్వీకారం చేశారు.

పెరిక సంఘం..

కడెం: మండలంలోని కొండుకూర్ గ్రామ పెరిక సంఘ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. సంఘం గ్రామ అధ్యక్షుడిగా పెద్ది శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అల్లి సురేశ్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది అంజన్న, కోశాధికారిగా గొల్ల సత్తెన్న, ప్రచార కార్యదర్శిగా పేరం రమేశ్, సలహాదారులుగా అకుల పుల్లయ్య, గంగన్న, కార్యవర్గ సభ్యులుగా మల్లేశ్, గట్టయ్య, మధుకర్, మహేందర్, కమలాకర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పెరిక సంఘం మండలాధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు గొల్ల వేణుగోపాల్, శేఖర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం..

లక్ష్మణచాంద:మండలంలోని చామన్‌పెల్లి గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సంఘం గ్రామ అధ్యక్షుడిగా అయిండ్ల గంగన్న, ఉపాధ్యక్షుడిగా సుంకరి చిన్న శ్రీనివాస్, కోశాధికారిగా పోచమ్మల సత్తయ్యను ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు.

వీడీసీ కార్యవర్గం

కుంటాల: మండలంలోని ఓలాలో గురువారం వీడీసీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాలం మహేందర్, ఉపాధ్యక్షులుగా ఎండీ.యూనిస్, నరసింహులు కోశాధికారిగా ఎగ్గం నరసింహులు, సభ్యులుగా రాంచరణ్, దేవన్న, అనిల్, రఫిక్, చందు, గజానంద్, గజ్జారాం ఎన్నికయ్యారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి


లక్ష్మణచాందలో సమ్మె చేస్తున్న ఆశవర్కర్లు


లోకేశ్వరంలో మద్దతు తెలుపుతున్న ఆనంద్‌రావ్

భైంసాటౌన్: తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ ఆశ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. గురువారం భైంసాలోని బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన చేపట్టారు. తమకు నెలకు రూ.18వేల వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదబీమా, ఉద్యోగ విరమణ ప్రయోజన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

కుంటాల: తమ సమస్యలు పరిష్కరించాలని ఆశవర్కర్లు ఆయా మండల కేంద్రాల్లో సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. గురువారం కుంటాలలో ఆశవర్కర్లు చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, గౌరవ అధ్యక్షురాలు సుజాత, సీఐటీయూ నాయకులు గంగామణి, ఇంద్రమాల పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో ఆశవర్కర్లు చెవిలో పూలు పెట్టుకొని సమ్మె కొనసాగించారు. ఆశవర్కర్ల సంఘం మండలాధ్యక్షురాలు విజయ, లక్ష్మి, కోశాధికారి శారద, సుమలత, రత్నమాల, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు కాంగ్రెస్ నేతల మద్దతు..

లోకేశ్వరం: మండల కేంద్రంలో ఆశవర్కర్లు చేపట్టిన సమ్మెకు ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆనంద్‌రావుపటేల్ మద్దతు పలికారు. గురువారం ఆశవర్కర్లు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సుజాత, సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రకళ, గంగామణి, మండలాధ్యక్షురాలు నందకుమారి ఉన్నారు.

శాంతి కమిటీ సమావేశం

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో గురువారం రాత్రి ఎస్సై హన్మాండ్లు ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. నిమజ్జనంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కనీస్ ఫాతిమా, ఎంపీటీసీ కట్ట రవి, హైమద్ పాషా, వీడీసీ చైర్మన్ నాలం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పీపీ పరామర్శ

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన అశోక్‌రావు అనారోగ్యంతో బాధపడుతుండగా.. గురువారం నిర్మల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కల్వకుంట్ల వినోద్‌రావు పరామర్శించారు. అశోక్‌రావు నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, న్యాయవాదులు వెంకట్ మహేంద్ర, తోట సుమిత్, వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

పోరాటాలతోనే కులనిర్మూలన


మాట్లాడుతున్న నందిరామయ్య

ఖానాపూర్: సమాజంలో బలమైన వర్గపోరాటాలు నిర్మించడం ద్వారానే కుల నిర్మూలన సాధ్యమవుతుందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన కులనిర్మూలన సభలో మాట్లాడారు. జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ పోరాట స్ఫూర్తితో కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. మహిళలు విద్యావంతులయ్యేందుకు ఎంతో కృషి చేశారన్నారు. తన భార్య సావిత్రిబాయి ద్వారా పాఠశాలలు ఏర్పాటు చేసి ఎంతో మంది మహిళలకు విద్య నేర్పించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంకుష్‌రావు, రాజన్న, ఎల్లయ్య, శంకర్, శ్రీనివాస్, గోరె భాయ్, లచ్చన్న, సోనెరావు, లాలు, మోహన్, భీంరావు తదితరులు ఉన్నారు.


మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ముధోల్: మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మజీద్‌ల్లో ప్రవక్త జీవిత విశేషాలను వివరించారు. అనంతరం ఆసుపత్రిల్లో రోగులకు పండ్లు పంపిణీ చేవారు. కార్యక్రమంలో హఫీజ్ అబ్దుల్ ఖవి, ఫెరోజ్, వసీం, లతీపుద్దిన్, బషీర్, బబ్లూ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

నిర్మల్‌చైన్‌గేట్: మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం సా మాజిక సేవా కార్యకర్త తాహేర్, ముఖీమ్లా ఆధ్వర్యంలో పలువురు రోగులకు పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సల్మాన్, జిలాని, నిజాం, ముంతాజ్, ముబీన్ పాల్గొన్నారు.

4న సమ్మేళానికి రావాలి


మాట్లాడుతున్న సాయన్న

లక్ష్మణచాంద: వచ్చే నెల 4న హైదరాబాద్‌లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి ఎస్సీల్లో ఉన్న ఉపకులాల వారు వచ్చి విజయవంతం చేయాలని మాస్టర్(మాసిట్ల) ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దర్శనాల సాయన్న కోరారు. గురువారం మండల కేంద్రంలో మాస్టర్ కులస్తులతో సమావేశమై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ మనుమడు ప్రకాశం అంబేద్కర్, కుమురం భీం మనవడు సోనేరావు గారు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. దళితబంధు, గృహలక్ష్మి పథకం ఎంపికలో మాసిట్ల కులస్తులకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. మాసిట్ల సంఘం మండల అధ్యక్షుడు బుద్దుల గంగ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.